ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగిద్దాం

- ఊరూరా ఐలమ్మ విగ్రహాలు, చిత్రపటాల వద్ద నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

నాగర్‌కర్నూల్ : నివాళులర్పిస్తున్న బీఎస్పీ నాయకులు

కొల్లాపూర్ : ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 10: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు కామ్రేడ్ చిట్యాల ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగిద్దామని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో వీరనారి చిట్యాల ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా తెలకపల్లి మండల కేంద్రంలో ఐలమ్మ విగ్రహానికి తాసీల్దార్ పాండు, డిప్యూటీ తాసీల్దార్ లక్ష్మణ్, నాయకుడు బక్కయ్య, వార్డు సభ్యులు శ్రీను నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గీత, మండల కార్యదర్శి అశోక్, నాయకులు రామయ్య, సత్యనారాయణ, నర్సింహ, వెంకటేశ్, కుర్మయ్య, మల్లికార్జున్, సురేశ్, బొప్పల్లి చెందిన నిరంజన్, పవన్ కుమార్, భాస్కర్, అబ్బాస్, రాము, వెంకటయ్య, శివ, మధు పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో

కొల్లాపూర్, సెప్టెంబర్ 10 : భూమి కోసం పోరాడి వీర వనిత చాకలి ఐలమ్మ అని బీఆర్ఎస్ మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు సాంబశివుడు అన్నారు. మంగళవారం కొల్లాపూర్ పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పలువురు బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చాకలి ఐలమ్మ స్ఫూర్తితో తెలంగాణ స్వరాష్ట్రం సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, కౌన్సిలర్ కృష్ణమూర్తి, నాయకులు చాకలి నర్సింహ, కోఆప్షన్ మాజీ సభ్యుడు రుక్మద్దీన్, ఎల్ఐసీ పాషా, కలర్ మహేశ్ పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేటటౌన్/అచ్చంపేటరూరల్, సెప్టెంబర్ 10 : అచ్చంపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు ఎదుట మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు పూలమాల వేసి పలువురు నివాళులర్పించారు. అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మధుసూదన్ గౌడ్ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మనోహర్, మున్సిపల్ మాజీ చైర్మన్ తులసీరాం, వెన్ను శ్రీనివాసులు, వెంకటేశ్, రమణయ్య, పర్వతాలు, రవి, అశోక్, శ్రీను, బాలరాజు, లింగం, అధికారులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, సెప్టెంబర్ 10 : మండలంలోని చెన్నపురా పుల్లి, గంట్రా పుల్లి, పెద్దకొత్తపల్లి తదితర గ్రామాల్లో చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో లక్ష్మణ్, రవికుమార్, ఆయా గ్రామాల్లో ప్రజలు పాల్గొన్నారు.

ఊర్కొండలో..

ఊర్కొండ, సెప్టెంబర్ 10 : మండలంలోని రాచాలపల్లిలో మంగళవారం రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు పాల్గొన్నారు.

బిజినేపల్లి/బల్మూరు మండలాల్లో..

బిజినేపల్లి/బల్మూర్, సెప్టెంబర్ 10 : బిజినేపల్లి మండలం పాలెంలో ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. బస్టాండ్ సమీపం లోని ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా బల్మూర్ మండలంలోని ఆయా సంఘాల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ లావణ్యనాగరాజు, శ్రీను, మశన్న, బాలస్వామి, సాయిలు, బాలు, కొండల్, వెంకట్ స్వామి, బుచ్చన్న, బాలరాజు, తిరుపతయ్య, లక్ష్మయ్య, సంతోష్, మల్లేశ్, నిరంజన్, రాములు పాల్గొన్నారు.

చారకొండలో..

చారకొండ, సెప్టెంబర్ 10: మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో వీర నారి చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు నందం, జగదీశ్, అంజి, శంకర్, యాదయ్య, పాపయ్య, లెనిన్, సురేశ్‌బాబు, వెంకటయ్య, అశోక్‌గౌడ్, శ్రీను గౌడ్, జానపండుగౌడ్, ఇదమయ్య, నాయకులు తదితరులు ఉన్నారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, సెప్టెంబర్ 10 : ఉప్పునుంతల మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పలువురు నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు లక్ష్మయ్య, సాయిబాబు, కృష్ణయ్య, సైదులు, విజయ్, తిరుపతయ్య, జంగయ్య, చిన్న జంగయ్య, వెంకటయ్య, శ్రీను, నాయకులు ఎల్లయ్య యాదవ్, రామ స్వామి పాల్గొన్నారు.

వంగూరులో..

వంగూరు, సెప్టెంబర్ 10 : చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిద్దామని కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు సురేందర్, సీపీఎం నాయకులు ఆంజనేయులు పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం వంగూరులో రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పొల్కంపల్లిలో ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం నేతలు బాలస్వామి, శివరాములు, సాయిలు, కాశీనాథం, సుమన్, రాజన్న, మురళి, చక్రవర్తి, రాజు, పర్వతాలు, మణెమ్మ పాల్గొన్నారు.

అచ్చంపేటటౌన్ : ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేస్తున్న మున్సిపల్ చైర్మన్

పెద్దకొత్తపల్లి : ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతకు నివాళి

శ్వేత చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ఊర్కొండ, సెప్టెంబర్ 10 : జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి సతీమణి శ్వేత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి మృతి చెందారు. మంగళవారం ఊర్కొండ మండల కేంద్రంలోని 167 జాతీయ రహదారిపై ప్రధాన కూడలిలో శ్వేత చిత్రపటాన్ని ఏర్పాటు చేసి మండలానికి చెందిన ఆయా పార్టీల నాయకులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, అభిమానులు, గ్రామస్తులు ఉన్నారు.

ఇంటింటి సర్వేను త్వరగా పూర్తి చేయాలి

- కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

కల్వకుర్తి, సెప్టెంబర్ 10 : కల్వకుర్తి మున్సిపాలిటీలో ఓటర్ జాబితాకు సంబంధించిన వెరిఫికేషన్ సర్వేను వేగవంతం చేయాలని కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ మహబూద్ షేక్ బీఎల్‌ఓలను ఆదేశించారు. మంగళవారం మున్సిపాలిటీలోని తన చాంబర్‌లో బూత్ లేవల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇంటింటికెళ్లి ఓటర్ల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. సమయాన్ని వృథా చేయకుండా సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో బీఎల్‌వో సూపర్‌వైజర్లు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

మానసిక సమస్యలే ఆత్మహత్యకు కారణాలు

- జిల్లా సీజనల్ ప్రోగ్రాం అధికారి శ్రీనివాసులు

లింగాల, సెప్టెంబర్ 10 : నేటి యువత ఓర్పు, సహనం నశించి విపరీత మానసిక ఒత్తిడిలోనై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని జిల్లా సీజనల్ ప్రోగ్రాం అధికారి శ్రీనివాసులు అన్నారు. ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ఆవరణలో పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక సమస్యలు ఉన్నప్పుడు తోటి స్నేహితుడితో లేదా కుటుంబ సభ్యులతో పంచుకుంటే ఆత్మహత్య అనే ఆలోచనలు రాకుండా ఉంటాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలస్వామి, వైద్యాధికారులు శివశంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, సెప్టెంబర్ 10: మానవ జీవితంలో సమస్యలు మరణానికి దారి తీయకూడదని, ప్రతి ఒక్కరూ ఆత్మస్థైర్యంతో జీవితంలో ముందుకెళ్లాలని డాక్టర్ ఆలోచన అన్నారు. మండలంలోని మంగనూర్, గంగారం గ్రామాల్లో ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచి ఆలోచనతో ఉన్నప్పుడే మానసిక ప్రశాంతత ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో వరప్రసాద్, బాలకృష్ణారెడ్డి, బాలమణి, శశికళ, యాదగిరి, అబ్దుల్‌సలీమ్, మల్లికార్జున్, రాజారా, రత్నశేఖర్ పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

చారకొండ, సెప్టెంబర్ 10 : మండల కేంద్రం నుంచి మర్రిపల్లి వరకు ప్రధాన రహదారికి మరమ్మతు పనులు చేపట్టాలని కోరుతూ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బాల్‌రాం గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే స్పందించి ఆర్‌అండ్‌బీ అధికారులతో మాట్లాడి మరమ్మతు పనులు వెంటనే చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మాజీ జెడ్పీటీసీ వెంకట్‌గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ జగన్, నాయకులు సహదేవ్, రవికుమార్ ఉన్నారు.

'దళితవాడ అభివృద్ధి నోచుకోవడం లేదు'

సమావేశంలో మాట్లాడుతున్న కుమార్‌మాదిగ

కొల్లాపూర్, సెప్టెంబర్ 10 : కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని చూక్కాయిపల్లి కాలనీలో అభివృద్ధి పనులు చేయడం లేదని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకుడు కుమార్ మాదిగ అన్నారు. మంగళవారం కొల్లాపూర్ పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గెలిచిన కాంగ్రెస్ కౌన్సిలర్ అభివృద్ధి చేయకుండా హైదరాబాద్‌లో మాకం వేశారని దీంతో దళితవాడ అభివృద్ధికి నోచుకోవడం లేదని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో అభివృద్ధి చేయని వారికి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పాలన్నారు. సమావేశంలో దళిత నాయకుడు వెంకటేశ్ పాల్గొన్నారు.

పీఆర్టీయూ మండలాధ్యక్షుడిగా కృష్ణారెడ్డి

కమిటీ సభ్యులను సన్మానిస్తున్న నేతలు

కల్వకుర్తి, సెప్టెంబర్ 10 : పీఆర్టీయూ టీఎస్ కల్వకుర్తి మండలాధ్యక్షుడిగా కృష్ణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కల్వకుర్తి పట్టణంలోని టీఎన్‌జీవో భవనంలో మంగళవారం పీఆర్టీయూ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కల్వకుర్తి శాఖ పీఆర్టీయూ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా రియాజ్, మహిళా ఉపాధ్యక్షురాలిగా స్వప్న, అసోసియేట్ అధ్యక్షుడిగా అబ్దుల్‌వాహీద్, కార్యదర్శిగా శంకర్, మహిళా కార్యదర్శిగా రాజేశ్వరి లను నియమించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని పీఆర్టీయూ జిల్లా నాయకులు అభినందించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు రాంచందర్‌రావు, పీఆర్టీయూ మాస పత్రిక సంపాదక వర్గ సభ్యులు సత్యనారాయణరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి, ఉపాధ్యక్షురాలు రాజ్యలత, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, శ్రావణ్, జిల్లా, మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

మానసికంగా దృఢంగా ఉండాలి

- డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి

కల్వకుర్తి, సెప్టెంబర్ 10 : జీవితం చాలా విలువైదని, మానసికంగా దృఢంగా ఉంటూ సమస్యలను పరిష్కరించుకోవాలని డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి పిలుపునిచ్చారు. మంగళవారం కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రాంరెడ్డి అధ్యక్షతన ఆత్మహత్య నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎం హెచ్‌వో మాట్లాడుతూ చిన్న చిన్న విషయాలను పెద్దదిగా చూస్తూ.. ఏదో జరిగిపోతుందనే భయంతో ఆత్మహత్యలకు పాల్పడడం పిరికి లక్షణమన్నారు. సమస్యలను ఎదర్కొవడం నేర్చుకోవాలన్నారు. యోగా సాధన చేస్తూ మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవాలని సూచించారు. సైకాలజిస్ట్ డాక్టర్ అంబుజా మాట్లాడుతూ క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకోవద్దని చెప్పారు. మనసు ఒత్తిడికి లోనైతే టోల్‌ఫ్రీ నెంబర్ 14416 నెంబర్‌కు ఫోన్ చేస్తే నిపుణులు తగు సూచనలు సలహాలు ఇస్తారని చెప్పారు.

సీహెచ్‌సీలో డీఎంహెచ్‌వో తనిఖీ

పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను మంగళవారం డీఎం హెచ్‌వో స్వరాజ్యలక్ష్మి తనిఖీ చేశారు. రోగులు చికిత్స పొందుతున్న వార్డులను పరిశీలించి రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై వాకబు చేశారు. దవాఖానలో రోగులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని దవాఖాన సూపరింటెండెంట్ శివరాం డీఎం హెచ్‌వో దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో డాక్టర్లు రవికుమార్, శివరాం, డిప్యూటీ డీఎం హెచ్‌వో భీమా, కృష్ణమోహన్, క్లస్టర్ స్టాఫ్ శ్రీనివాస్, టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్, కళాశాల అధ్యాపకులు సదానందం, శ్రీనివాసరావు, డీఐవో కుమార్, సీహెచ్‌వో శ్రీనివాస్, శేఖర్ గౌడ్, శేఖర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ బాలుడి మృతి

కల్వకుర్తి రూరల్, సెప్టెంబర్ 10 : హైదరాబాద్‌లోని నీలోఫర్ దవాఖానాలో కల్వకుర్తి పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన నాగరాజు(2)చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి తెలిపిన వివరాల మేరకు కల్వకుర్తి పట్టణంలోని గాంధీనగర్‌లో నివాసం ఉంటున్న నాగేంద్ర అనే మహిళ కుమారుడు నాగరాజు గత నెల 24న మెట్ల పైనుంచి పడిపోయాడు. దీంతో బాలుడి కల్వకుర్తి పట్టణంలో ప్రథమ చికిత్స నిర్వహించారు. అక్కడి నుంచి హైదరాబాద్ నీలోఫర్ దవాఖానకు మెరుగైన చికిత్స కోసం తరలించగా సోమవారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందాడు. మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో బాలుడి తల్లి నాగేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ విజయలక్ష్మి

లింగాల, సెప్టెంబర్ 10 : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ విజయలక్ష్మి అన్నారు. పోషణ్ అభియాన్ పురస్కరించుకొని మంగళవారం మండలంలోని అంబట్‌పల్లి తదితర గ్రామాల్లో బాలలింతలు, గర్భిణులు, కిశోర బాలికలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చారకొండలో..

చారకొండ, సెప్టెంబర్ 10 : బాలింతలు, గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని మండల వైద్యాధికారి మంజుభార్గవి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు ప్రతి రోజు పోషకాలతో కూడిన ఆహారాన్ని చిరుధాన్యాలను తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ రసిదా, సీహెచ్‌వో శేఖర్‌రెడ్డి, హెచ్‌ఈవో ఎన్ డీపీ చారి, ఏఎన్ఎం అలివేలు, అంగన్‌వాడీ టీచర్ వెంకటమ్మ పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి మంజుభార్గవి

చోరీ కేసులో వ్యక్తికి ఆరు నెలల జైలు శిక్ష

లింగాల, సెప్టెంబర్ 10 : దొంగతనం కేసులో ఓ వ్యక్తికి 6నెలల జైలు శిక్ష విధించిన ఘటన మంగళవారం చోటు చేసుకున్నది. ఎస్సై జగన్‌మోహన్ తెలిపిన కథనం మేరకు మండలంలోని అంబట్‌పల్లిలో ఉల్పాల కృష్ణారెడ్డి ఇంట్లో దొంగతనం జరిగినట్లు ఫిర్యాదు చేశారు. అదే గ్రామానికి చెందిన చంద్రశేఖర్ అనే వ్యక్తిపై అనుమానంతో విచారించగా దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. దొంగతనం కేసులో ఆ వ్యక్తిపై కేసునమోదు చేసి అచ్చంపేట కోర్టులో హాజరు పర్చగా జడ్జి 6నెలల జైలు శిక్షతో పాటు రూ.2వేలు జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు. అదేవిధంగా డ్రంకెన్ డ్రైవ్ కేసులో వ్యక్తికి రూ.10వేలు జరిమానా విధించిన ఘటన మంగళవారం చోటు చేసుకున్నది. ఎస్సై జగన్‌మోహన్ కథనం మేరకు తెల్కపల్లి నుంచి లింగాల వైపు కూల్‌డ్రింక్స్ తీసుకువస్తున్న డీసీఎం సూరాపూర్ వద్ద అజాగ్రత్తగా డీసీఎంను నడుపుతున్న విషయాన్ని గమనించి రవి అనే డ్రైవర్‌ను చేక్ చేయగా మద్యం తాగి ఉన్నట్లు గుర్తించారు. రవిని అచ్చంపేట కోర్టులో హాజరు పర్చగా జడ్జి రూ.10వేలు జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు.

బాల్య మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం

బాల్య మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న స్నేహితులు

లింగాల, సెప్టెంబర్ 10 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008-09 విద్య సంవత్సరంలో విద్యను అభ్యశించిన బాల్య మిత్రుడు నఫీస్ ఇటీవల గుండె పోటుతో మృతి చెందారు. కాగా మంగళవారం తోటి స్నేహితులు అందరు కలిసి తమకు తోచిన విధంగా చేయూతనందించడానికి ముందుకొచ్చి మృతుడి భార్య సంధ్యారాణికి రూ.51,800నగదు తోపాటు రెండు క్వింటాళ్ల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం బషీర్‌అహ్మద్, ఉపాధ్యాయులు, తోటి స్నేహితులు పాల్గొన్నారు.

పూజలు అందుకుంటున్న గణనాథులు

చారకొండ : మర్రిపల్లిలో గణనాథుడి వద్ద..

ఉప్పునుంతలలో వినాయకుని వద్ద పూజలు చేస్తున్న విశ్వబ్రాహ్మణులు

అమ్రాబాద్, సెప్టెంబర్ 10 : మండల కేంద్రంలో దండోరాకాలనీలో దండోరా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి కులమతాలకు అతీతంగా మంగళవారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన ముస్లిం యువకుడు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి తన వంతుగా విరాళం అందజేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులు మైనార్టీ వ్యక్తిని ఘనంగా సన్మానించారు. కులమతాలకు అతీతంగా ప్రతిఒక్కరూ పూజలో పాల్గొని గణనాథుడి ఆశీస్సులు అందుకోవాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, సెప్టెంబర్ 10 : మండలంలోని వివిధ గ్రామాల్లో కొలువుదీరిన గణనాథులకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దీంతోపాటు మండపాల నిర్వాహకులు భక్తులకు అన్నదానాలు, ప్రసాదాలు వితరణ చేస్తున్నారు. ఉప్పునుంతలలోని కోటబురు జుద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద ప్రత్యేక పూజలు చేశారు.

అమ్రాబాద్ గణనాథుడిని దర్శించుకుంటున్న ముస్లిం యువకుడు

చారకొండలో..

చారకొండ, సెప్టెంబర్ 10 : నవరాత్రి పురస్కరించుకోని మండలంలో వివిధ గ్రామాల్లో ప్రతిష్ఠించిన గణనాథులకు భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మండపాల వద్ద మహిళలు కోలాటాలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331762

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748